వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 24 సెప్టెంబర్ 2023


## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి ఉచిత వైద్యం

### – హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:**

తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంగయ్య ఆధ్వర్యంలో వీరపల్లి సచివాలయం పరిధిలోని మల్లంపేట గ్రామంలో ఇంటింటికి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి బీపీ, షుగర్, యూరిన్ పరీక్షలు, గల్ల పరీక్షలు తదితర వాటిని ఉచితంగా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం అందించునని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి మహిళకు స్క్రీనింగ్ చేసి జబ్బులను గుర్తించి ఉచిత వైద్యం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ అధికారి వీణా, జనార్ధన్‌రావు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో (ఎంబీఏ) విద్యార్థుల ప్రతిభ

**ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:**



జేఎన్‌టీయూఏ అనంతపురం వారు 2వ, 4వ సెమిస్టర్ ఎంబీఏ వారికి ఆగస్టులో నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థులు అరుణ్‌కుమార్ 85.75శాతం, అమృన్ 84.75శాతం, నందిని 84.75శాతం, మహేశ్వరి 84శాతం, శివగురుస్వామి 84శాతం మార్కులు సాధించి కళాశాల ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలను దక్కించుకున్నారని ప్రిన్సిపల్ డా.పాండురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్, వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి, ఎంబీఏ హెచ్ఓడీ షబానాబీ, అధ్యాపకులు అభినందించారు.

# అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఇవ్వండి

## 26 కోట్ల నిధులు తీసుకువస్తా .... ఎమ్మెల్యే మేడా మల్లికార్జున



**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**

రాజంపేట మున్సిపాలిటిలో గడప గడపకు జగనన్న కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు మున్సిపల్ పాలకవర్గం ప్రతిపాదనలు ఇచ్చినట్లు అయితే నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేడా, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డిలతో కలిసి సమావేశమయ్యారు. ఒక్కో సచివాలయానికి 2 కోట్లు చొప్పున అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు. 26 కోట్ల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అందుకు స్పందించిన మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ గడప గడపకు జగనన్న ప్రోగ్రాం కింద నిధులు కనిపిస్తున్నాయని, కళ్లముందు నిధులు కనిపిస్తున్నా వాటిని సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం ఎప్పుడు వస్తుందని అడిగారు. రాజకీయాలకతీతంగా మున్సిపాలిటి పరిధిలో రోడ్లు, కాలువలు, పైపులైన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టులో నీటి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మున్సిపాలిటికి నీరు అందించేందుకు కొంతవరకైనా ఫిల్టర్లను కాపాడుకునేందుకు నీటిని మళ్లించేలా చర్యలు తీసుకోవాలని అందుకు నిధులు కూడా అవసరమని మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించారు. నిధులు మంజూరైతే తప్ప గడప గడపకు వెళ్లడం కష్టమవుతుందని చర్చ జరిగినట్లు తెలిసింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, మేనేజర్ శేషఫణి, డిఇ ఈశ్వర్‌రెడ్డి, ఎఇలు శిల్పా, మహేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

# ఢీలా స్థానంలో ధీమా !

## – చంద్రబాబు అరెస్టుపై భయం వీడిన దేశం శ్రేణులు

**అన్నమయ్య ప్రతినిధి సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**

చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీలో నెలకొన్న నైరాశ్యం ఇప్పుడిప్పుడే వీడుతూ వస్తోంది. రాజంపేట పార్లమెంటరీ నియోజక వర్గం లోని అంగళ్లు వద్ద చంద్రబాబు పర్యటనలో చంద్రబాబుతో సహా తెలుగు దేశం శ్రేణులపై పెట్టిన కేసుల్లో నేతలు ఇప్పుడిప్పుడే బెయిల్‌పై విడుదలై వస్తున్నారు. చంద్రబాబును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినప్పుడు తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో మొదట్లో నెలకొనిన డీలా స్థానంలో ప్రస్తుతం ధీమా కనిపిస్తోంది. ఇందు కు కారణం లేకపోలేదు. చంద్రబాబు అరెస్టుతో అన్ని వర్గాల ప్రజల్లో సానుభూతి వచ్చిందని ఆ పార్టీ శ్రేణులు విశ్వాసంగా ఉండడమే. అంతకు మించి చంద్రబాబుపై కేసులు ఒకదాని తరువాత ఒకటి పెట్టి జైల్లోనే ఉంచుతారని, లోకేష్‌ను కూడా అరెస్టు చేస్తారని వచ్చిన వార్తలు కూడా మొదట్లో దేశం శ్రేణులను తీవ్ర నిరాశ నిస్పృహలకు గురి చేసిన మాట వాస్తవం. అయితే లోకేష్ సతీమణి బ్రాహ్మణి తమ కుటుంబం ఒంటరిది కాదని, లోకేష్‌ను అరెస్టు చేసినా తాము భయపడేది లేదని, ప్రజలంతా తమవైపే ఉన్నారని, తమ మామగారైన చంద్రబాబుపై అన్యాయంగా అక్రమ కేసులు పెడుతున్నారని, సిఐడి రిమాండ్ రిపోర్టు చూస్తే 8 సంవత్సరాల దేవాన్ష్ (చంద్రబాబు మనవడు) కూడా తప్పుపట్టేలా ఉందని చేసిన వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీ శ్రేణులపై తీవ్ర ప్రభావాన్నే చూపాయని చెప్పవచ్చు. బ్రాహ్మణి వ్యాఖ్యలతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం తిరిగి నెలకొంది. బ్రాహ్మణికి తోడుగా రాజకీయాలు అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తూ వస్తున్న సినీ నటుడు నందమూరి బాలకృష్ణ కూడా తానున్నానని దేశం శ్రేణులకు భరోసా కల్పిం చడంతో దేశం శ్రేణులు చంద్రబాబు అరెస్టుపై భయాన్ని వీడుతున్నారు. తెలుగు దేశం పార్టీతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రకటన కూడా అటు తెలుగుదేశం, ఇటు జనసేన పార్టీ శ్రేణులకు ఇక రానున్న ఎన్నికల్లో విజయం తమదే అన్న ధీమాను కల్పించేలా చేసిందని చెప్పవచ్చు. ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీలు, ఆందోళనలు ఉధృతం కావడం కూడా దేశం శ్రేణుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా చేసేందుకు కారణ మైంది. ప్రస్తుతం చంద్రబాబును లోకేష్‌లను జైల్లో ఉంచినా పార్టీని సమర్థవం తంగా బ్రాహ్మణి నడిపించగలుగుతుందన్న ధీమాతో ఉన్నారు. అన్నింటికి మించి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఫలితాల సరళి ఉండడంతో దేశం పార్టీ విజయం తథ్యమని భావిస్తూ వచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రస్తుతం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన కలిసి పొత్తుతో పని చేస్తాయని చెప్పడం, చంద్రబాబు అరెస్టుతో ప్రజల్లో సానుభూతి వచ్చిందన్న నమ్మ కం వెరసి తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో గెలుపుపై ధీమాను పెంపొందేలా చేశాయి.

### ప్రజలు తెలుగుదేశం వైపే..



అక్రమ కేసులు ఎప్పటికీ నిలబడవని రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ నేత గంటా నరహరి పేర్కొన్నారు అంగళ్ల కేసులో రాజంపేట పార్లమెం టరీ టిడిపి ఇన్‌ఛార్జ్ గంటా నరహరి బెయిల్‌పై విడుదలయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పనున్నారన్న ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ ప్రభుత్వ అరాచకత్వంతో రాటుదేలారన్నారు. త్వరలో కనివిని ఎరుగని రీతిలో ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కడుతూ తీర్పు ఇవ్వనున్నారన్నారు. ప్రజలు తెలుగుదేశం వైపే ఉంటారన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తపరిచారు. అక్రమ కేసులు ఎప్పుడూ నిలబడవన్నారు. తాత్కాలికంగా తమ పార్టీ అధినేతను ఇబ్బంది పెట్టవచ్చేమో కాని చివరికి న్యాయమే విజయం సాధిస్తుందని, కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకి వస్తారన్న ధీమాను వ్యక్తపరిచారు. ప్రజలు ఇచ్చే తీర్పే తుది తీర్పని, రాజ్యాంగాన్ని కాల రాసి పబ్బం గడుపుకుందామనుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారని చరిత్ర చెపుతుందన్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టినా చివరికి సత్యమే గెలుస్తుం దని, న్యాయ వ్యవస్థపై తనకు అపార నమ్మకముందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి బెదిరింపులకు వెనక్కి తగ్గకుండా చంద్రబాబు అడుగుజాడల్లో ముందు కు వెళతామని గంటా నరహరి అన్నారు.

– గంటా నరహరి,
తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ నాయకులు.

### చంద్రబాబు అరెస్టుతో తెదేపా విజయాన్ని ఆపలేరు:



రా ష్ట్రంలోనే కాదు ప్రపంచ వ్యాపితంగా ప్రజల్లో అభివృద్ధి ప్రదాతగా పేరొంది, విజనరీ నేతగా గుర్తింపొందిన చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఆపలేరని రాజం పేట మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ పోలి వెంకట సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబు అరెస్టు ను రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకకంఠంతో ఖండిస్తున్నారన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చ లేకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా సుపరిపాలన అందించేందుకు కృషి చేసిన చంద్రబాబు అరెస్టుతో తెదేపా శ్రేణులు నైరాశ్యానికి గురవుతారని భావిస్తే అది వారి మూర్ఖత్వానికి నిదర్శనమవుతుందన్నారు. నీతిమంతుడైన చంద్రబాబును చెరసాలలో వేసినంత మాత్రాన అవినీతి మరకను అంటించవచ్చునుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, చివరికి ధర్మం, న్యాయానిదే విజయమని చరిత్ర చెపుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ నేతకు లభించని విధంగా వివిధ వర్గాల ప్రజల నుండి అరెస్టు తరువాత చంద్రబాబుకు అపూర్వ స్పందన లభించడం బట్టి ప్రజాదరణ కలిగిన నేతగా ప్రత్యేక గుర్తింపు లభించిదన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని అడ్డుకోలేరని పోలి వెంకట సుబ్బారెడ్డి అన్నారు.

పోలి వెంకట సుబ్బారెడ్డి,
మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్, రాజంపేట.

# బాల్యవివాహాలను నిర్మూలించండి

## జల్లా కలెక్టర్ గిరీష పియస్

**రాయచోటి, సెప్టెంబర్ 23, ప్రభాత వార్త:**

అన్నమయ్య జిల్లాలో బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ గిరీష పియస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు ఆర్డీఓలు, సిడిపిఓలు, మండల స్థాయి అధికారులుచ మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ సెక్రటరీలు, గ్రామ, వార్డు స్థాయి అధికారులతో బాల్యవివాహాల నిర్మూలన పై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 31 మరియు 39 ల అమలుపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు జరిగాతే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు.జిల్లాలో బాల్య వివాహాలు జరిగే హాట్ స్పాట్ ప్రాంతాలను గుర్తించాలని గోడల మీద ప్రజలకు అర్థమయ్యే విధంగా నస్టాల గురించి అవగాహన కల్పించాలని డివిజనల్ స్థాయిలో ఆర్డీఓలకు మండల స్థాయిలో తహశీల్దార్లకు సూచించారు. వివాహ వయస్సు 18 సంవత్సరాలు ఆడపిల్లలకు, 21సంవత్సరము అబ్బాయిలకు వరకు ఉండాలన్నారు.



ఇంతకంటే తక్కువ వయస్సు గల పిల్లలకు పెళ్ళి చేస్తే చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### మంగంపేట హైవే రోడ్డులో ఘోర రోడ్డు ప్రమాదం

# ఇరువురు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

### బైకును ఢీకొన్న లారీ

### తప్పించబోయి కొండను ఢీకొన్న మరో లారీ



**కడప సెప్టెంబరు 23, ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మంగంపేట మలుపు వద్ద శనివారం గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువురు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. మంగంపేట పల్వరైజింగ్ మిల్లులో విధులు నిర్వహిసునతన్న హుసేన్ బాషా మరొకరు బైకులో కోడూరు సమతా నగర్‌కు బయలు దేరగా మంగంపేట మలుపు వద్ద చెన్నై నుంచి కడపకు వెళ్తున్న లారీ ఢీకొనడంతో హుసేన్ బాషా అక్కడి కక్కడే మృతి చెందాడు. బైకులో ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. లారీ పల్టీ కొట్టడంతో దాన్ని తప్పించ బోయిన మరో లారీ కొండను ఢీకొంది. ఈ ప్రమాద దృశ్యాన్ని చూపిన ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రోజు రోజుకు రోడ్డు ప్రమా దాలు ఎక్కువవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా 10వ రోజు దీక్షలు

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 23ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్ర అరెస్ట్‌కు నిరసనగా గత 10 రోజులుగా టీడీపీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టాయి. వైఎస్సార్ జిల్లా బద్వేల్ పట్టణంలో బేద్వల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనాయకులు రితీష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రితీష్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక జగన్మో హన్ రెడ్డి విక్రమ చేసిన బనాయించారని అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజల్లో వస్తున్న ఆదరణ తట్టుకోలేక జగన్మోహన్ రెడ్డి చంద్ర బాబును అక్రమ అరెస్టు తో ఆనందంపొందుతున్నారు. 30 సంవత్సరాల ప్రజాసేవ కోసం అహ ర్నిశలు పాటుపడిన చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. కక్షలతో ఏ ఒక్కరిని ఏమి చేయని చంద్రబాబుపై ఇంత కక్షకట్టుకొని అక్రమ కేసులు పెడతారా అని మండిపడ్డారు. ఆ కుటుంబం రోడ్డుమీద కన్నీరు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది మంచిది కాదని రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. చంద్రబాబు కుటుంబాన్ని రోడ్డున పడే విధంగా చేయడానికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కుట్ర ను ప్రజల గమనిస్తున్నారన్నారు. ఏ ఒక్కరికి ద్రోహం చేయని చంద్రబాబు లాంటి నాయకుడిని ఈరోజు కక్షతో ఇబ్బంది పెడుతున్నారు అందరు గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్తారని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా ప్రజలు పరిశీలిస్తున్నారని ఎన్నికల్లో బుద్ధి చెప్పి తీరుతారన్నారు. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపినంత మాత్రాన చంద్రబాబు నేరస్థుడు కాదని పేర్కొన్నారు. దీక్షల్లో బి. కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు ఓకిలి రామచంద్రారెడ్డి, సారథ్యంలో మండల నాయకులు, టీడీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.




### రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకనే

# తమపై వైసిపి అక్రమ కేసులు

## రాయచోటి టిడిపి నాయకుడు మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి

- దాడులు చేసే సంస్కృతి మండిపల్లె కుటుంబానికి లేదు
- అన్యాయంగా తనపై హత్యాయత్నం కింద కేసు బనా యించడం దారుణం
- హుందాతనంగా రాజకీయం చేస్తా
- ప్రజల పక్షాన నిలబడి పోరాడుతా
- రాయచోటిలో టిడిపి జండా ఎగురవేస్తాం
- 14ఏళ్లు సియంగా పిని చేసిన చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారు
- చంద్రబాబుకు అండగా ఉంటాం



**రాయచోటి, సెప్టెంబర్ 23,ప్రభాత వార్త:**

తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేకనే కొందరు వైసిపి లోని బుడ్డపకీర్ నాయకులు కలసి పుంగనూరు, అంగళ్ళు లో జరిగిన ఘటనలో తన పై హత్యాయత్నం కి ంద అక్రమ కేసులు బనాయించారంటూ టిడిపి రాయచోటి నియోజకవర్గ నాయకులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. పుంగనూరు, అంగళ్ళు ఘటనలో హైకోర్టు లో బెయిల్ రావడంతో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అజ్ఞాతం వీడి 48 రోజుల తరువాత శనివారం రాయచోటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గ సరిహద్దులోని సంబేపల్లె మండలం గుట్టపల్లె వద్ద టిడిపి నాయకులు, కార్యకర్తలు,మండిపల్లె అభిమానులు కలసి రాంప్రసాద్ రెడ్డికి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి కానా వ్యయ్‌తో రాయచోటి పట్టణానికి చేరుకున్నారు. రాంప్రసాద్ రెడ్డి రాక సంద ర్భం గా ముస్లిం మైనార్టీలు, టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కలసి మదనపల్లె రోడ్డులోని శివాలయం చెక్ పోస్టు నుండి బాణా సంచా పేలుళ్ల మధ్య, బ్యాండు మేళాల నడుమ రాంప్రసాద్ రెడ్డి ని బుజాల పై ఎత్తుకొని పూలవర్షం కురిపిస్తూ ర్యాలీగా ఎస్‌యన్ కాలనీలోని మండిపల్లె భవన్ కు చేరుకున్నారు. ప్రజలు, కార్యకర్తలు, అభిమానుల నినాదాలతో మండిపల్లె భవన్ దద్దరిల్లింది. అనంతరం రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పుంగనూరు, అంగళ్ళలో జరిగిన సంఘటనలకు

తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తమ అధినేత చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా పర్యటనకు వస్తున్న నేపధ్యంలో చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు పుంగనూరుకు వెళ్ళామే తప్ప దాడుల చేయలేదన్నారు. దాడులు చేసిన వైసిపి వారిని వదిలేసి పోలీసులు అనవసంగా టిడిపి కార్యకర్తలపై లాఠీ చార్జి చేసి చావబాదారన్నారు. పోలీసులపై దాడులు చేసే సంస్కృతి తమది కాదన్నారు. తమ నాయకుడు వస్తే అక్కడికి తాము వెళ్ళడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. కొంత మంది వైసిపి నాయకులు పోలీసు వ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చి తనతో పాటు టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారంటూ ఆరోపించారు. రాయచోటి నియోజకవర్గంలో ప్రజలు నుండి తనకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక స్థానిక ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రోద్భలంతోనే పోలీసులు తనపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి తనను తన కుటంబానికి, కార్యకర్తలకు 48 రోజులు దూరం చేశారంటూ ఆరోపించారు. శ్రీకాంత్ రెడ్డి నువ్వు ఏ పార్టీలో ఉన్నావో మేము కూడా అదే పార్టీలో నా తండ్రి హయాం నుండి గత 30 ఏళ్ళ పాటుపని చేశామని గుర్తు చేశారు. ఆనాడు కూడా మీ నాయకుడు జగన్ కోసం తాము అనవసంగా కేసులు పెట్టించుకున్నామని కేసులేమి తమకు కొత్త కాదని గుర్తు చేశారు. 14ఏళ్ళపాటు సియంగా పని చేసిన చంద్రబాబునాయుడు ను అనవసంగా ఏ తప్పు చేయకపోయినా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. త్వరలోనే తమ నాయకుడు చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. మరో ఆరు నెలల్లో ప్రజలు ఓటుతో మీకు సమాధానం చెబుతారని హెచ్చరించారు. ప్రాణం ఉన్నంత వరకు ప్రజల కోసం ముందుండి పోరాడుతామన్నారు. కార్యక్రమమంలో రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


**దండన అవసరమనే చంద్రబాబు అరెస్టు**
ఎమ్మెల్యే రఘురామిరెడ్డి 2లో

**పంచాయతీ ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే**
– ఎంపీడీవో సురేంద్రనాథ్ 3లో

**సాగునీటి రంగంపై వైకాపా నిర్లక్ష్యం చాత్రిక తప్పిదం**
ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి 4లో

**పోసాని నోరు అదుపులో పెట్టుకో**
అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు 4లో

## ప్రధాని మోదీ జన్మదిన ఉత్సావాలలో భాగంగా రక్తదానం



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరక వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా శనివారం ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఉన్న రక్తదాన కేంద్రంలో ఆయనతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు రక్తదానం చేశారు. తొండలదిన్నె గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీ, డంక రాజేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్త భూమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, తొండలదిన్నె గ్రామానికి చెందిన కే సుధీర్, రాజుపాలెం మండల అధ్యక్షులు గోపు లక్ష్మీనర సింహులు, టంగుటూరు గ్రామానికి చెందిన గంజి కుంట సంజీవ్ కుమార్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రక్తదాన కేంద్రం డాక్టర్ ప్రసన్న పార్టీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదరణ సంస్థ సత్యనారాయణ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు సుబ్రమణ్యం, పార్టీ నాయకులు శరత్‌బాబు, పొద్దుటూరు రూరల్ మండల అధ్యక్షులు కంబగిరి, రెండో వార్డు ఇన్చార్జి భూష ణం, రామచంద్రుడు, చక్రపాణి, కానపల్లి రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్య ంలో రక్తదాన శిబిరం

ప్రధాని మోది జన్మదిన లో ఉత్సవాలలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే ప్రదీప్ రెడ్డి అద్వర్యం లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని మోదీ ఆరోగ్యకరంగా జీవనం కొనసాగిస్తూ మన దేశానికి మరింత అభిరుద్ది జరిగేలా చూడాలని కోరుకుంటూ వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రొద్దటూరులో మరింత బలోపేతం చేయడంలో మా వంతు కృషి చేస్తామని తెలిచేసారు. ఈ రక్తదాన కార్యక్రమాన్ని ముందుగా తనతోనే ప్రారంబిస్తానని అయన రక్తదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు స్వచ్ఛందం గా రక్తదానం చేసారు అని బీజేవైఎం మాజీ పట్టణ అధ్యక్షుడు పర్లపాడు గౌరీ శంకర్ తెలిచేసారు, కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి, రాఘవ, మండల అధ్య క్షుడు సుధాకర్ రెడ్డి, రామసుబ్బయ్య, ఓబీసీ మోర్చా వేమా నారాయణ, దిలీప్ రెడ్డి, అస్మద్, నరేంద్ర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక చవితి లడ్డు విన్నర్ మేఘనా చౌదరి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

కడప నగరం చిన్నచౌకు ఆంజ నేయస్వామి వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్ర హం వద్ద శుక్రవారం లడ్డు వేలం పాట జరిగింది. ఈ పాటలో మేఘనా చౌదరి టోకెన్ నంబరు 209కి లాటరీ ద్వారా దేవుని లడ్డు ప్రసాదాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంత మందిలో తనకు దేవుని ప్రసాదం లక్కీ డిప్‌లో సొంతం కావడం చాలా సంతోషంగా ఉందని కేవలం రూ.300 రూపాయలకు టికెట్ కొనడం జరిగిందని లాటరీలో మాకు లడ్డు రావడం దేవుని కృప అని సంతోషం వ్యక్తం చేశారు.

## మండి బజార్‌లో ఘనంగా వినాయక ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



కడప నగరం మండి బజార్‌లో వినాయక ఉత్స వాలు ఘనంగా జరిగాయి. కోట సుబ్బరావు ఆధ్వర్యంలో 12వ వార్షికోత్స వం ఘనంగా జరిగింది. లడ్డు వేలం పాటను నిర్వాహకులు ఏర్పాటు చేయడంతో భక్తులు తేజ దక్కించుకున్నారు. అనంతరం వినాయకుని ఊరేగింపు, నిమజ్జనం జరిగింది. కార్యక్రమంలో తల్లం సతీష్, బుశెట్టి చంద్ర, వినోద్, రాజు, ప్రసాద్, దొర, అనంత గోపాల్, రమేష్, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వరసిద్ది వినాయక స్వామి ఉత్సవాలు

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



వినాయక చవితి పండగ పురస్కరించుకొని శ్రీవరసిద్ధి వినా యక స్వామి ఉత్స వాలు ఈ ఏడాది ఘనం గా నిర్వహించారు. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి 22వ వార్షికోత్స వంలో భాగంగా శనివారం కడప ఎర్రముక్కపల్లె బాల వికాస్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన వరసిద్ది వినాయక స్వామి ప్రసాదం లడ్డును రూ.31వేలకు వేలం పాటలో రామకృష్ణ, వి.పార్వతి, కుమారుడు కార్తీకేయలు దక్కించుకున్నారు. వారి కుటుంబానికి వినాయకుని ఆశీ స్సులు లభించాలని ఉత్స వ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. ప్రతి సంవత్స రం వినాయకుని ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీవరసిద్ధి కమిటీ సభ్యులు, ఎర్రముక్కపల్లె భక్తులు పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో దేశం అభివృద్ధి

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని కడప జిల్లా బీజేపీ అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బొమ్మన సుబ్బారాయుడులు అన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు వంటి చారిత్రా త్మక నిర్ణయాలు మోదీ పాలనలో జరిగాయని కొనియాడారు. ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా శనివారం కడప నగరంలో మహారజ మినీ ఫంక్షన్ హాలులో మెగా రక్తదాన శిబిరాన్ని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బత్తల పవన్‌కుమార్, బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో 64 మంది రక్తదానం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆదేశాల మేరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, చలపతి, సతీష్, హరి, జయశ్రీనివాస్, లక్ష్మణ్‌రావు, లక్ష్మీనారాయణరెడ్డి, కల్యాణ్, అమర్‌నాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అనంత కేశవ, శాలివాహన శ్రీను, శిండేభాస్కర్, శారదా, శోభాభాయ్, పద్మావతిభాయ్, భవానీరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్జీవో అసోసియేషన్ జిల్లా సర్కిల్ యూనిట్ల ఎన్నికలు ఏకగ్రీవం

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా సర్కిల్ యూనిట్ల ఎన్నికలను జిల్లా సర్కిల్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఇరిగేషన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడప ఎన్జీవో అధ్యక్షులు బి.శ్రీనివాసులు తెలిపారు. ఇరిగేషన్ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా సర్కిల్ ఎన్నికలు శనివారం కడప ఎన్జీవో హోంలో జరిగాయి. జిల్లా అధ్యక్షులుగా డి.శ్రీని వాసులు, జిల్లా కార్యదర్శిగా శ్రీనివాసులు, కడప ఇరిగేషన్ సర్కిల్ అధ్యక్షులుగా సైలేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా సుబ్బరాయుడును ఎన్నుకున్నారు. టీజీపీ సర్కిల్ అధ్యక్షులు టి.వి.సుధాకర్, కార్యదర్శి బి.శ్రీని వాసులురెడ్డి, జీఎన్ఎస్ సర్కిల్ అధ్యక్షులు జి.సుబ్రమణ్యం, కార్యదర్శి వై.శివయ్య, సీసీ సర్కిల్ అధ్యక్షులు జయరామిరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి రవికుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి పోలిరెడ్డి పరిశీలకులుగా వ్యవహరించారు.

## దండన అవసరమనే చంద్రబాబు అరెస్టు

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



చాపాడు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

తప్పు చేసిన వారికి దండన అవసరమనే పద్దతిలోనే మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు జరిగిందని మైదుకూరు ఎమ్మె ల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం తన స్వగృహంలో విలేకరు ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో సి బి సి ఐ డి అన్ని రకాల సాక్ష్యాదారాలతో అరెస్టు చేయడం జరిగిందన్నారు. అసెంబ్లీ సమావేశాలలో టిడిపి ఎమ్మెల్యేలు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, నినాదాలు,ప్లకార్డులు, విజిల్ వేసి అల్లర్లు చేయడం సరైనది కాదని తప్పు పట్టారు. ఢిల్లీ నుండి ప్రత్యేక ఫ్లైట్లో లాయర్లను తినిపిం చుకున్నారని పోరాడాలి కానీ, అసెంబ్లీలో రచ్చ సరైన పద్ధతి కాదన్నారు. టిడిపిలో ఐదు నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తులు, గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అరెస్టుపై న్యాయ అన్యా యాలను అసెంబ్లీలో చర్చలు జరపాలనిఇలాంటి అల్లర్లు చేయకూడదన్నారు. అరెస్ట్ వ్యవహారం కోర్టుల పరిధిలో ఉంటుంది కానీ, అసెంబ్లీలో బెయిల్ ఇవ్వరు కదా అని అన్నారు. ఏపీలో ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితి లో లేరని, లోకేష్ రాజకీయా లకు అన్ఫిట్ అన్నారు. ఒక టెలివిజన్‌లో బ్రాహ్మణి రాజకీయ రంగ ప్రవేశం చేయాలని ప్రసారం కావడం చూస్తుంటే చంద్ర బాబు, లోకేష్ కథ ముగిసినట్లు ఉంద న్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు టి లక్ష్మ య్య, వైకాపా మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ రామ్మో హన్ రెడ్డి పాల్గొన్నారు.

## గనేష్ నిమజ్జన ఊరేగింపులో ఘర్షణ

28మందిపై కేసు నమోదు

అట్లూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



అట్లూరు క్రాస్ రోడ్ మద్దూరు. ఉప్పుటూరు గ్రామాలకు చెందిన వినాయక విగ్రహాలను టాక్టర్లు ద్వారా ఊరేగిస్తుండగా శుక్రవారం రాత్రి ఇరువర్గాల మధ్య వాదోపలాట. పరస్వరము రాళ్లతో. కర్రలతో దాడి చేసుకోవడంతో రెండు గ్రామాల వారికి రక్త గాయాలు కావడం జరిగింది. సమా చారం అందుకున్న ఎస్సై కేసిరాజు రెండు వర్గాలు వారిని చదరగొట్టి గాయపడిన 108 ద్వారా హుటాహుటిన రిమ్స్ కు తరలించడం జరిగింది. అనంతరం సీఐ సుదర్శన్ ప్రసాద్ గ్రామానికి చేరుకుని రెండు గ్రామాల వినాయక విగ్రహాలను సిద్ధ వటం పెన్నా నదిలో నిమజ్జనం చేయడానికి ఏర్పాటు చేశారు. మద్దూరు గ్రామానికి చెందిన 14 మంది. ఉప్పుటూరు గ్రామాలకు చెందిన 14 పై. కేసు నమోదు చేయ డం జరిగిందని ఈ 28 మందిని ఆర్డిఓ కోర్టులో హాజరు పెట్టడం జరుగుతుందని. రెండు కాలనీలో పోలీస్ పికేటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై కేసి రాజు తెలిపారు.

## 12వరోజుకు చేరిన నిరాహారదీక్షలు



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు 12వ రోజుకు చేరాయి. శనివారం చేపట్టిన నిరసన దీక్షలలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర రెడ్డి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, జిల్లా లీగల్ కార్యదర్శి వినోద్ కుమార్, ప్రొద్దుటూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు తమటం భరత్ కుమార్ రెడ్డి, సుధాకర్, ఉప్పాగు సుబ్బరాయుడులు చేపట్టారు. వీరికి మద్దతుగా ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా 14వ వార్డు మస్తాన్ గోలే, రాజకులాయప్ప, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్ , వెంకట కృష్ణ యాదవ్, అర్కటవేముల ఎల్వి రమణారెడ్డి, మధుబాబు దేవాంగ కమిటీ, అంపావతిన నాగ సుబ్బరాయుడు, గగ్గుటూరు గౌస్ మొహిద్దిన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మాభాష, మరియు నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఘనంగా వినాయక నిమజ్జనాలు

రామాపురం, సెప్టెంబర్23,ప్రభాత వార్త:

మండలంలోని 13 గ్రామ పంచాయితీల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఘనంగా వినాయక నిమజ్జనాలు జరిగాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ నిమజ్జనాలు జరగాయి. కార్యక్రమమంలో మహిళలు, పురుషులు కుంకాలు జల్లుకుంటూ, ఆనందంగా నిమజ్జనం చేశారు. అనంతరం లడ్డూ వేలం వేశారు.

## చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడం పిరికిపంద చర్య

రాయచోటి టౌన్, సెప్టెంబర్ 23,ప్రభాత వార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టడం పిరికిపంద చర్య అని మాఈ మండల ఉపాధ్యక్షుడు అనుంపల్లె రాంప్రసాద్ రెడ్డి, పెమ్మాడపల్లె సర ్పంచ్ వాసు మాజీ సర్పంచ్ బసయ్య శివ ప్రసాద్ నాయుడులు సంయుక్తంగా ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని చట్టాలు మన రాష్ట్రంలో తెచ్చి అరెస్టు చేయడంతో వైసిపి ప్రభుత్వం అడ్రస్ లేకుండా పోతుందన్నారు.

## శంకరాపురంలో వరసిద్ది వినాయక ఉత్సవాలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



కడప నగరం శంకరాపురం అంధుల పాఠశాల వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ ఉత్స వాలు ఘనంగా జరిగాయి. శనివారం అన్నదానం, లడ్డూ వేలం పాట వినాయకుని ఊరేగింపు, ఉట్టి కొట్టే కార్యక్రమం జరిగాయి. ఉత్స వ కమిటీ సభ్యులు భాస్కర్, తులసీదాస్, గంగుల రామచంద్రరావు, మురళీ మాట్లాడుతూ 18సంవత్స రాల నుంచి వినాయక ఉత్స వాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విగ్రహ దాతలు డా.గంగులు, వంశీకృష్ణ, సౌజన్య, హేమంత్, సుమన్, కిశోర్, సాయి, నరసింహా, హేమంతు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరికి అందాలని తెదేపా సీనియర్ నాయకులు వి.ఎస్.అమీర్ బాబు అన్నారు. శనివారం కడప నగరంలోని జమాల్‌పల్లె వద్ద ఉన్న నన్నారేపల్లె సంబంధించిన దర్గాలో ఉరుసు సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని వి.ఎస్. అమీర్ బాబు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన ఉరుసు ఉత్స వాల్లో వచ్చిన భక్తులు ప్రతి ఒక్కరి కోరిన కోర్కెలు వారి ప్రార్థనలు ఫలించేలా భగవంతుడు నెరవేర్చాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు సయ్యద్ రెహమాన్, 38వ డివిజన్ ఇన్‌ఛార్జి ఆదిల్, ముస్లిం మైనార్టీ మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దుంపలగట్టులో గణేష్ నిమజ్జనం

ఖాజీపేట సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



ఖాజీపేట మండలంలోని దుంపల గట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం ఘనంగా పూజలు అందుకుని శనివారం నిమజ్జనానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో 77,000 వేలకు గురివి రెడ్డి, కలశం చెంబు 35,000 తవ్వా బాల ఓబులరెడ్డి, స్వామి వారి ఉంగరాన్ని తవ్వా సుబ్బారెడ్డి 20,000 సొంతం చేసుకున్నారు. డబ్బు చప్పుల మధ్య యువత, మహిళలు నృత్యాలు చేస్తూ ఏకదంతుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జన శోభాయాత్రలో చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యాలు చేశారు. వినాయకుడి నిమజ్జనం సందర్భంగా గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. గణేష్ నిమజ్జ నాన్ని చెన్నూరు వద్ద పెన్నానదిలో చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా ఎస్సై రాజరాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అన్నదానం కొనసాగిస్తున్న చల్లా రాజగోపాల్ అభినందనీయులు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో గత కొన్ని నెలలుగా అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ అభినందనీయులని అన్నదానంలో పాల్గొన్న ప్రజలు పేర్కొన్నారు శనివారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హాల్ ఎదురుగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజ గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్న తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రతి నెలలో ఐదు రోజులు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు నిరాశ్రయులు పాదచారులు ప్రయాణికులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆయన తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న వారు కడుపునిండా భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతివారం కడుపునిండా భోజనం పెడుతున్న చల్లా రాజగోపాల్ అభినందనీయులని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలి చేలా భగవంతుడు ఆశీర్వదించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ రామచంద్ర రాజు నల్లం రవిశంకర్ సీతంపల్లి రమణ జయచంద్ర శ్రీని వాసులు యేసునాథరెడ్డి ఈశ్వర్ రెడ్డి బోడె ప్రసాద్ శివ పాల్గొన్నారు.

## ఎంపీపీ అవినీతి అక్రమాలు

మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ నారాయణరెడ్డి

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



దువ్వూరు మండలాధ్యక్షులు కానాల జయచంద్రారెడ్డి అవినీతి అక్రమాలు అంతులేకుండా పోతున్నాయని వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ చాగం రెడ్డి వీరనారాయణరెడ్డి ఆరోపించారు ఈ సందర్భంగా శనివారం ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు మైనింగ్ అధికారులకు అనుమతి లేకుండానే పెద్ద గన్నవరం ముందు నదిలో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా తరలిస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. ఇతరులు తమ సొంత అవసరాలకు ఇసుకను రవాణా చేస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి ట్రాక్టర్ యజమానులపై కేసులు నమోదు చేయిస్తున్నారన్నారు. గతంలో గుడిపాడులో జగన్ అన్న కాలనీకి ఇసుకను డంపు చేస్తే ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమా చారం ఇచ్చి అతనిపై కేసు నమోదు చేయించిన ఘనుడు కానాల జయచంద్రారెడ్డి అని ఆరోపించారు. జొన్నవరం గ్రామంలో అక్రమంగా గ్రావెల్ బెల్టు షాపులు తన అధీనంలో ఉన్నట్లు తెలిపారు. మైదుకూరు మార్కెట్ యార్డులో పసుపు రైతు దగ్గర నుండి యుద్ధాలకు 300 నుండి 600 ముక్కుపిండి వసూలు చేశారని ఏదైతే అయినా పసుపును మార్కెట్ యార్డ్ కి తరలిస్తే నానా యాగి చేసి వెనక్కు పంపి రైతులను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. రెవెన్యూ శాఖలో చుక్కల భూమి పైన భూసర్వే పైన పంచాయతీ సెటిల్మెంట్ చేయడం ఆయనకు అలవాటుగా మారింది అని దుయ్యబట్టారు. ఇలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కానాల జయచంద్రారెడ్డి వల్ల ప్రజల్లో చెడ్డ పేరు వస్తుందని స్థానిక ఎమ్మెల్యే రఘురామిరెడ్డి గ్రహించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## టిడిపి దీక్షలకు సంఘీభావం తెలిపిన జైభీమ్ భారత్ పార్టీ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులు నిరసిస్తూ టిడిపి చేపట్టిన నిరసన దీక్షలకు జై భీమ్ భారత్ పార్టీ మద్దతు తెలిపి నట్లు జిల్లా అధ్యక్షులు పల్లె రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలకు ఈ భావం పలుకుతూ ఆయన దీక్షలలో పాల్గొన్నారు. జైభీమ్ భారత్ పార్టీ రాష్ట్ర అధ్య క్షులు జడ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద సంఘీభావం తెలిపామన్నారు. రాష్ట్రంలో అంబే ద్కర్ రాజ్యాంగం కల్పించిన హక్కులకు సంకెళ్లు వేసి హక్కులకు భంగం కలిగిస్తూ చట్టాలను తుంగలోకి తొక్కుతూ ప్రతిపక్ష పార్టీల నేతల గొంతు నొక్కుతూ పరిపాలన అందిస్తున్నారని రాజ్యాంగానుసారం పరిపాలన కొనసాగించాలని జైభీమ్ భారత్ పార్టీ మరియు తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సి.ఎం.సురేష్ నాయుడు, వి.ఎస్.ముక్తియార్, చింత.బాబు, రామకృష్ణ, మర్రి.మణికుమార్, నరేష్, క్రిస్టఫర్, సల్మా భాను, మహబూబ్ బీ, అలీషా భేగం, బసీరున్నీసా పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

మండల కేంద్రం లోని కొత్తూరు గ్రామంలో 5 రోజులుగా వినాయక చవితి ఉత్సవాల ప్రారంభమై 5 రోజుల నుండి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పిల్లలతో పెద్దలకు మహిళలకు వివిధ రకాల ఆట పోటీలను నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు, వినాయకుడి పూజలందుకున్న లడ్డును వేలంపాటలో 55 వేల రూపాయలకు కీర్తిశేషులు తిప్పన లక్షుమయ్య కుమారుడు పోలయ్య దక్కించుకున్నారు, శనివారం స్వామివారిని గ్రామంలో పిల్లలు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున రంగులు చల్లుకుంటూ డీజే సౌండ్స్ తో డ్యాన్సులు వేస్తూ తన పండగను ఎంతో వైభవంగా జరుపుకున్నారు, , ఈ వినాయక పండుగను భక్తిశ్రద్ధలతో ఎలాంటి అల్లర్లు జరగకుండా కమిటీ వారు తగు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు, స్వామివారి ఊరేగింపులో మరియు బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి నందు బాణసంచా పెద్ద ఎత్తున కాల్చడం జరిగింది. స్వామివారి ఊరేగింపు అనంతరం తెలిపిన ప్రాజెక్టుకు వెళ్లి కమిటీ వారు నిమర్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులైన ఆకుల శివ, బోలా శ్రీనివాసులు, ఆరవ రఘురామయ్య, ఆరవ గురుశేకర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కన్వీనర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

మైదుకూరు సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి 24వ తేదీ వరకు సేవా దృక్పధంలో భాగంగా మైదుకూరు పట్టణంలోని వనిపెంట రోడ్డులో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు, కార్యక్రమమును సి.హెచ్.సి. మైదు కూరు - ప్రొద్దుటూరు డిస్టిక్ ఆసుపత్రి అద్వర్యంలో మెగా రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ మాచనూరు సుబ్బారాయుడు పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, సి.హెచ్.సి. మైదుకూరు -ప్రొద్దుటూరు డిస్టిక్ ఆసుపత్రి సిబ్బంది, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, మైదుకూరు మండల అధ్యక్షులు రామకృష్ణ, చాపాడు మండల అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి,బి.మఠం అద్యక్షులు చంద్ర ఓబుల రెడ్డి, చాపాడు మండల ప్రధాన కార్యదర్శి లింగందిన్నే చిన్న గోపాల్ రెడ్డి, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గురు భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు అశోక్ కుమార్, దేవేంద్ర, రఘునాథ రెడ్డి, సీనియర్ నాయకులు రాజమోహన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని మెగా రక్త దాన శిభిరాని విజయవంతం చేశారు.

## కొరియోగ్రాఫర్ సెల్వం సుధాకర్‌కు ఉత్తమ డ్యాన్స్ మాస్టర్ అవార్డు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 23, ప్రభాతార్త



పొద్దుటూరు పట్టణ రామేశ్వరంలో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ రంగస్థల కళాకారుడు, గాయకుడు, నటుడు నంది అవార్డు గ్రహీత సీనియర్ మోస్ట్ ఫోటోగ్రాఫర్ సెల్వం సుధాకర్కు 2023 సంవత్సరానికి గాను మనం ఫౌండేషన్ వారు ఇంటర్నేషనల్ గ్యాలరీ అవార్డు ఉత్తమ డాన్స్ మాస్టర్ గాను ఉత్తమ ఫోటోగ్రాఫర్ గాను అవార్డు అందుకున్నారు. కళామతలికి ఎన్నో సేవలు అందించి అటు ఫోటోగ్రఫీకి రంగస్థలానికి సేవలందించిన సెల్వం సుధా కర్ను పలువురు పట్టణ కవులు కళాకారులు డాన్స్‌మాస్టర్లు ఆయనను అభినందించారు.

## ఇరువురు అనాథలకు అంతిమ సంస్కరణలు



ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

పట్టణంలోని ఈశ్వర్ రెడ్డి నగర్లో గంగమ్మగుడి దగ్గర మద్దిలేటి అనే యాచకుడు బిక్షాటన చేస్తూ చనిపోయారు, స్థానిక అమ్మా నాన్న వృద్దాశ్రమంలో బండారు చెంచమ్మ(82) అనే వృద్ధ మహిళ మరణించడంతో అంతిమ సంస్క రణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో మేఐహెల్ప్యు ఫౌండే షన్ ఛైర్మన్ మోరె లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శని వారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్క రణలు నిర్వహించారు.ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందిం చిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, పాపిశెట్టి వెంకటలక్షుమ్మ(కృప అగ్ని శరూన్ ట్రస్ట్ చైర్మన్),కే.సుమన్‌బాబు, భార్గవ్ సాయి(ఫౌండేషన్ ట్రెజరీ),ముని సాయి, డి.శ్రీరామ్, సుభహన్, ఏ శుభకార్యానికైనా పిలవగానే వస్తారని, కానీ చావుకు చాలా మంది వెనుక ఉంటారు. తెలిసిన బంధువులు చనిపోయిన కూడా చాలా మంది ఏమవుతుందో అని వెనకడుగు వేస్తూ ఉంటారు. కానీ మీరు మాకు ఆత్మీయుల వలె వచ్చి కార్యక్రమాన్ని చేయడం సంతోషంగా అనిపించింది అని బంధువులు మేఐహెల్ప్యు ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛతపై ప్రతిజ్ఞ

వైవీయూ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



పరిసరాల పరి శుభ్రతకు పాటు పడడమే కాకుండా మీ చుట్టుపక్కల ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రెడ్డయ్య కోరారు. "స్వచ్ఛతా హీ సేవ"లో భాగంగా జాతీయ సేవా పథకం యూని ట్- 9 ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.శ్రీనివాస రావుమ ఆధ్వర్యంలో " స్వచ్ఛ తకై నా వంతు కర్తవ్యం" అనే అంశంపై డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నా లజీ విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వాలంటీర్లు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రెడ్డయ్య మాట్లాడుతూ గాంధీజీ కలలుకన్న స్వచ్ఛభారత్ కోసం శ్రమించాలన్నారు. కార్య క్రమంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ - 9, పీవో డా. కె. శ్రీనివాసరావు, డా రెడ్డి య్య. పి. క్రిష్ణయ్య, బి. సుశీల్ కుమార్, సి. నారాయణరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నెలనెలా సీమ సాహిత్యం

వైవీయూ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 124వ సదస్సును రేపు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు. ఈ 124వ సదస్సులో 'కడపజిల్లా కైఫియత్తులు %--% సామాజిక అంశాలు' అనే అంశంపై తెలుగు అధ్యాపకులు డా? ఎం.లక్ష్మయ్య ప్రసంగిస్తారన్నారు.

## వైద్య విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 23, ప్రభాతవార్త



వైద్య విద్యార్థులను విద్య దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని పిడి యస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అం కన్న డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ఎన్జీవో హెూంలో వారు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ సీట్లను అమ్ముకుంటున్నారుని, ప్రతిభ కలిగిన వారికి ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేస్తున్నారుని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపును విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లు తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలను వ్యాపార కేంద్రాలుగా మార్చే విధంగా జీవో నెం:107, 108లను తీసుకొచ్చిందని మెడికల్ సీట్ల భర్తీ విషయంలో వ్యాపారానికి తెరలేపిందిని మండిపడ్డారు.మూడు కేటగిరీలుగా సీట్లను విభజించి, వాటిలో 50 సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్, ఎస్ఆర్ కేటగిరీ లకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వైద్య విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటాసీట్ల తగ్గింపు విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లను తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడియస్యు జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, పిడియస్‌యు పట్టణ నాయకులు యశ్వంత్ పాల్గొన్నారు.

# కలికిరిలో ఆయుష్మాన్ భవ మేళా విజయవంతం

కలికిరి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సూపరింటెండెంట్ వై.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుష్మాన్ భవ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఆయుష్మాన్ భవ వారోత్సవాలు సందర్భంగా కలికిరి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య శిబిరం అవయవదాన ప్రతిజ్ఞ, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ పవన్‌కుమార్ మరణించిన తరువాత అవయవదాన ప్రాముఖ్యతపై తెలపడంతో 20 మంది ముందుకు వచ్చి అవయవ దానం పోస్టరులో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారిణి డా.విజయచంద్రిక, శస్త్ర చికిత్స వైద్యులు డా.ఉదయ్‌కిరణ్, వైద్యాధికారులు డా.వెంకటేష్, డా.సిమ్రన్, డా.నవీన్‌కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కలికిరిలో రక్తదాన శిబిరం విజయవంతం

కలికిరి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



కలికిరి మార్కెట్‌యార్డు ఆవరణలో శనివారం బీజేపీ జిల్లా యువ మోర్చ అధ్యక్షులు నిమ్మనపల్లి పురుషోత్తం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. శిబిరాన్ని అన్నమయ్య జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నరేంద్రకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సుమారు వంద మంది యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయిలోకేష్ సందర్శించి రక్తదానం చేసిన యువతను అభినందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని అక్టోబరు 2 వరకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కలికిరి ప్రభుత్వ వైద్యాధికారిణి సిమ్రన్, పీలేరు నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ తాతయ్య, కలికిరి మండలం బీజేపీ సభ్యుడు నరేష్‌కుమార్, జిల్లా ఓబీసీ మోర్చ సోషల్ మీడియా కన్వీనర్ ఆలకుంట గణేష్, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక నిమజ్జనం

కలికిరి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



కలికిరిలోని ఇందిరమ్మ కాలనీలో వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించిన వినాయక విగ్రహాన్ని శనివారం పుష్ప పల్లకిలో ఊరేగించి వైభవంగా నిమజ్జనం చేశారు. వినాయక విగ్రహాన్ని బల్లారి డ్రమ్స్ వాయిద్యాల మధ్య పురవీధుల్లో ఊరేగించడంతో అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భానుప్రకాష్, ఖాదర్‌బాషా, అమీర్‌ఖాన్, పలువురు మతాలకు అతీతంగా పండగ వేడుకలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దీంతో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతమైంది.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రఫీ, కానిస్టేబుల్ నాగభూషణం, హోంగార్డు వెంకటరమణ బందోబస్తు నిర్వహించారు.

## పంచాయతీ ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్‌లోనే

– ఎంపీడీవో సురేంద్రనాథ్

తంబళ్లపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో జరిగే ఆర్థిక లావాదేవీలు మొత్తం ఆన్‌లైన్ ద్వారా జరగాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి కోసం పన్నుల వసూళ్లతో పాటు ఆదాయ వనరులైన చేపల చెరువు వేలం పాటలు, కోళ్ల ఫారాలు, చిన్న పరిశ్రమల ద్వారా ఆదాయం రాబట్టుకోవాలని అదే విధంగా పంచాయతీలలో ప్రజలకు అవసరమైన పలు రకాల సర్టిఫికెట్లను కూడా ఆన్‌లైన్ ద్వారా కొనసాగించాలన్నారు. పంచాయతీలలో స్వమిత్ర, ఈకేవైసీ, మొబైల్ యాప్ ఉపయోగించుకోవాలని సూచించారు. పంచాయతీలలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు పలు సమస్యలపై స్థానిక సర్పంచులు, ఎంపీటీసీల సహకారంతో స్పందించి పరిష్కరించాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టం విధి విధానాలపై సభ్యులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# యల్లంపల్లెలో ఘనంగా వినాయక విగ్రహ నిమజ్జనం

కలికిరి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పెద్దయల్లంపల్లెలో శనివారం యువకుల ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. పండగ సందర్భంగా వినాయక విగ్రహాన్ని పల్లెలో పుష్ప పల్లకిలో చెక్కభజన, బళ్లారి డ్రమ్స్ మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమం గ్రామంలోని యువకులైన సంతోష్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, చరణ్‌రెడ్డి, మధురెడ్డి, మహేష్‌రెడ్డి, దినేష్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గ్రామ పెద్దలు సుధాకర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పలువురి ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.

# టీటీడీ వెంకటరమణ స్వామి పవిత్రోత్సవాలకు శ్రీకారం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన టీటీడీ సారథ్యంలో శ్రీప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారి పవిత్రోత్సవాలకు టీటీడీ అధికారులు శాస్త్రోక్తంగా శ్రీకారం చుట్టారు. ఈ పవిత్రోత్సవాలు ఈ నెల 23 నుంచి 26 వరకు నిర్వహిస్తారు. శనివారం ఉదయం స్వామి వారికి పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు, సహస్ర నామార్చన, భగవత్ ఆరాధన, పవిత్రోత్సవాల అంకురార్పణ కార్యక్రమం టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మీ సూపరింటెండెంట్ ముని చంగల్ రాయలు ఆధ్వర్యంలో టీటీడీ వేద పండితులు రమేష్ కృష్ణ ప్రసాద్ భట్టార్, అగమ అడ్వైజర్ మణికంఠ భట్టార్‌లు స్వామి వారికి అర్చన, మంత్రహీనం, ద్రవ్య హీనం భక్తి హీనం, శ్రద్ధ హీనం, క్రియా హీనం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మంత్రోచ్చారణలతో పూజలతో పాటు నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్, కోసువారిపల్లె పంచాయతీలోని వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం పుణ్యఫలమే

జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



రక్తదానం చేయడం పుణ్యఫలమేనంటూ భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ తెలిపారు. శనివారం జిల్లా ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం బిజెపి యువమోర్చా నాయకులు బండి ఆనంద్ అధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా గత 17నుంచి అక్టోబర్ 2వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొని మద్దతు పలకాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి, ఎల్లంపల్లి ప్రశాంత్, ఆనంద్‌కుమార్, భగవాన్, రాజశేఖర్‌రెడ్డి, చలపతి, నాగభూషణం, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

# 10వరోజు కొనసాగిన దీక్షలు

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



బాబుతో మేముసైతం అంటూ పట్టణ టిడిపి నాయకులు 10వరోజు శనివారం రిలేనిరాహారదీక్ష కార్యక్రమాన్ని కొనసాగించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, ఆయన తనయులు నియోజకవర్గ యువనాయకులు దొమ్మలపాటి యశ్వీరాజ్, దొమ్మలపాటి చాణిక్యరాజ్‌ల అన్నమయ్యసర్కిల్‌లో రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. వీరికి మద్దతుగా నియోజకవర్గ నలమూలల నుంచి టిడిపి కార్యకర్తలు, నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఇబ్బందులకు గురిచేస్తూ జగన్ పైచాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైకాపా నాయకులు పెద్దపరిణామాలే ఎదుర్కొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్, నిమ్మనపల్లె చింతమాను రెడ్డప్పరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మహాలక్ష్మి, రాధ, నీలకంఠ, ఆంజినేయులు, పట్టణ మాజీ అధ్యక్షులు బండి సిద్దప్ప, నాయకులు ఎస్.ఎం.రఫి, లతీఫ్, దాదు, రెడ్డిశేఖర్, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, జయమ్మ పాల్గొన్నారు.

## వెలుగుస్కూల్‌లో అంతర్జాతీయ సంజ్ఞా బాషా దినోత్సవం

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట నందుగల వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం ఇంటర్‌నేషనల్ సైన్ ల్యాంగేజ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారిలు మాట్లాడుతూ మినిస్ట్రి ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎన్‌పోర్‌మెంటు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మన భావాలు వ్యక్తపరచాలంటే భాష ముఖ్యమైన అవసరమని మాట్లాడిగలిగేవారు మాటల ద్వారా వారి భావాలను వ్యక్తపరుస్తారన్నారు. వెలుగు సంస్థలో ఎందో మూగ, బదిరీలు విద్యను అభ్యసించి స్థిరపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్ 23 సౌత్‌జోన్ జట్టుకు వాల్మీకిపురం క్రీడాకారులు ఎంపిక

వాల్మీకిపురం, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః



అండర్ 23 సౌత్‌జోన్ జట్టుకు వాల్మీకిపురం క్రికెట్ సబ్ సెంటర్ క్యాంపు నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ సునీల్‌కుమార్ శనివారం తెలిపారు. వాల్మీకిపురం క్రికెట్ సబ్ సెంటర్ క్యాంప్‌కు చెందిన భవాని ప్రసాద్( ఓపెనర్ బ్యాట్స్మెన్) అనిల్‌కుమార్ (మీడియం ఫేస్ బౌలర్)లు ఎంపికైయ్యారన్నారు. వీరు తొలుత ఉమ్మడిచిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికైయ్యారు.తదుపరి కడప (సౌత్‌జోన్)లో జరిగిన అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో పాల్గొని అక్కడ విశేష ప్రతిభ చూపి సౌత్ జోన్ , (చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప, నెల్లూరు కలిపి) క్రికెట్ జట్టుకు వీరు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు నేడే ఆదివారం నుంచి ఏసీఏ (ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్) మెను 23జోనల్ వన్‌డే (50 ఓవర్లమ్యాచ్) మ్యాచ్లు కడపలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు.వీరు ఎంపికైనట్లు జిల్లా అసోసియేషన్ సభ్యులు, వీసీసీ సభ్యులు మరియు సీనియర్ క్రీడాకారులు, క్యాంపు క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేసి క్రీడాకారులను అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మసోత్సవాలు

పీలేరు, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః



మండలంలోని రేగల్లు సెక్టారు పెద్దిరెడ్డిగారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం మమోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీపీడీఓ రాజమ్మ హాజరై గర్బిణీలు బాలింతలతో సమావేశం ఏర్పాటుచేసి చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు ప్రతిరోజు తినాలని అంగన్‌వాడీలో ఇచ్చే వైఎస్సార్ కిట్టు పాలు, గుడ్డు అన్ని పోషకాహారాలను సక్రమంగా వినియోగించుకుని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమ, స్వర్ణ, శాంతి, రేగల్లు సెక్టార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మస్తాన్ వలి దర్గాలో గరీబా నవాజ్ చట్టి కార్యక్రమం



వాల్మీకిపురం, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః

స్థానిక ప్రాచీన సయ్యద్ ఖాజాపీర్ మస్తాన్ వలి దర్గాలో శనివారం గరీబ్‌నవాజ్ చట్టి కార్యక్రమాన్ని ముస్లీం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అంతకు ముందు దర్గాని శుద్ధి చేసి వివిధ రకాల పుష్పాలతో దర్గాను సుందరంగా అలంకరించారు. తదుపరి చాదర్‌ను దర్గాను సమర్పించుకున్నారు. ముస్లీం మత పెద్దలు భక్తి గీతాలాపన కార్యక్రమం అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చదివింపుల కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన వైకాపా రాష్ట్ర సెక్రటరీ ఆఘు మొహిద్దీన్, కర్నాటక రాష్ట్ర ఎన్విరాన్మెంట్ పొల్యూషన్ శాఖ డైరెక్టర్ ఖాజా మొహిద్దీన్‌లను మత పెద్దలు దర్గా మర్యాదలతో గౌరవించారు. ఈకార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ అజీమ్, గఫార్‌ఖాన్, మస్తాన్ సాహెబ్, జబ్బార్‌సాహెబ్, అమీర్‌హుస్సేన్, కరీంసాహెబ్, నిస్సార్, హుస్సేన్, దర్గా కమిటీ సభ్యులు సంధానీబాష, సభ్యులు తాహీర్, అలీ, మౌలా, ముస్లీం యువత పాల్గొన్నారు.

## విద్యార్థిని హర్షిత మృతిపై సమగ్ర విచారణ జరపాలి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



మదనపల్లె ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని హర్షిత మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లూయిసా, కన్వీనర్ భవిత, కో–ఆర్డి నేటర్ గంగారాణిలు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ హర్షిత మరణంకు కారణాలను గుర్తించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కళాశాలల ఎదుట ఆకతాయిలు కొందరూ అమ్మాయిలను మాయమాటలు చెప్పి మోసగించటం చేస్తున్నారన్నారు. అలాంటి చర్యలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుని అమ్మాయిలకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వినయ్, సుప్రజ, వెన్నల, మంజుల, శ్రావణి, తేజశ్వని, పావని, తేజేశ్వరి, భవ్య పాల్గొన్నారు.

# జగనన్న లేవుట్లల్లో మౌళిక వసతులకు ప్రాధాన్యత

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



జగనన్న లేవుట్లలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం పోతబోలు వద్ద ఉన్న జగనన్న లేవుట్లల్లో రూ.1.99కోట్లతో మూడు వాటర్ ట్యాంకులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేవుట్లల్లో ప్రధానంగా రోడ్లు, విద్యుత్, మురుగునీటి కాలువులు, నీటిసరఫరా పైపులైన్లు తక్షణం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం జగనన్న లేవుట్లలో అర్హులైన పేదలందరికి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మదనపల్లె డివిజన్‌లోనే అతిపెద్ద లేవుటుగా పోతబోలు లేవుట్‌లో పేదలకు ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజసంపద మాజీ ఛైర్మెన్ షమీంఅస్లాం, వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, కమీషనర్ ప్రమీల, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు బాలగంగాధర్‌రెడ్డి, దండు కరుణాకర్‌రెడ్డి, బేబివెల్‌కం చంద్రశేఖర్, బోర్‌వెల్ వెంకటేష్, హౌసింగ్ డిఈ రామస్వామిరెడ్డి, ఏఈ దీనదయాల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చందన పాల్గొన్నారు.

## సచివాలయ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ప్రీతి

రామసముద్రం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని సచివాలయం వన్ పరిధిలో వేల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పగడాల ప్రీతి ఏపి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సంఘంచే అన్నమయ్యజిల్లా రామసముద్రం మండలం పనిచేస్తున్న ప్రీతిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో సచివాలయ ఉద్యోగులకు నావంతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# టిప్పర్ - ద్విచక్ర వాహనం ఢీ

ఇద్దరికి గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :

టిప్పర్‌ను, ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు గాయపడిన సంఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని రామరావుకాలనీకి చెందిన నారాయణ కుమారుడు నాగర్జున (20) టాటాఏస్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆదే ప్రాంతానికి చెందిన వెంకటరమణ కుమారుడు చక్రపాణి (25) ఫ్యాక్టరీలో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరు శనివారం సాయంత్రం ద్విచక్రవాహనంలో బెంగళూరు బస్టాండ్‌కు విచ్చేశారు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్లుతుండగా రెడ్డీస్‌కాలనీ వద్ద టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. ఆదే సమయంలో విధులకు వెళ్లుతున్న ఒకటవ పట్టణ హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్ వారిద్దరిని ఆటో ఆస్పత్రికి తరలించారు. హెడ్‌కానిస్టేబుల్ వారిద్దరిని సకాలంలో ఆస్పత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపడటం జరిగింది. హెడ్‌కానిస్టేబుల్‌ను అధికారులు, ప్రజలు అభినందించారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో టుకె-23ఎ

మదనపల్లె, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సిఎస్ఈ, ఏఐడిఎస్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో అనుఖా టుకె–23ఎ నేషనల్ లెవల్ టెక్ పెస్టు జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు టెక్నికల్, నాన్‌టక్నికల్ విద్యార్థులు ప్రాజెక్టును ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మౌలిహరీష్, టెస్టు అనాలసిస్ట్ ఇన్ఫోసెస్ బెంగుళూరు వారు మాట్లాడుతూ టెక్నాలజీ దాని ప్రాధాన్యతపై వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత విద్యావిదానంలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ డేటా సైన్స్‌పై గల ఉపయోగాలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఆర్.ఎండి షఫి, ఏఐడిఎస్ హెడ్‌ఆఫ్ డాక్టర్ జె.జగన్, హెచ్ఓడిఎస్, అధ్యాపకు బృందం పాల్గొన్నారు.

## అర్యవైశ్య వినాయక ఉత్సవ కమిటి అన్నదానం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



అర్యవైశ్య వినాయక ఉత్సవ కమిటి అధ్యక్షులు ఎల్లంపల్లి ప్రశాంత్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం జిల్లా ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ వినాయక కమిటి అధ్వర్యంలో ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జిల్లా ఆస్పత్రిలో అన్నదానం చేశామన్నారు. కార్యక్రమంలో శబరినాథ్, జిసి.రాంబాబు, ఎస్ఆర్.బాలాజీ, శ్రీరాములు, సాయి, కాంతు, గోకుల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు సదరం శిబిరం

భారీగా విచ్చేసిన దివ్యాంగులు



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరంకు రెండవ రోజు దివ్యాంగులు భారీగా రావటం జరిగింది. శిబిరంకు దివ్యాంగులు ఉదయం 8 గంటల నుంచే బారులు తీరారు. 6 కంప్యూటర్ల ద్వారా దివ్యాంగులకు రిజిస్ట్రేషన్ చేయించారు. పెద్దసంఖ్యలో దివ్యాంగులు రావటంతో సాయంత్రం వరకూ కూడా రిజిస్ట్రేషన్ చేయించటం జరిగింది. రిజిస్ట్రేషన్ చేసుకున్న దివ్యాంగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి అర్హులకు సదరం ధృవపత్రాలను మంజూరు చేశారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించండి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



బాల్య వివాహాలపై గ్రామాలలో అవగాహన కల్పించాలని అన్నమయ్య కలెక్టర్ పీఎస్ గిరీష తెలిపినట్లు సీడీపీవో పద్మావతి తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్‌కార్యాలయంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. బాల్య వివాహాలు చేస్తే టోల్ నంబరు 1 0 9 8 నంబరుకు ఫోన్ చేయాలని అలాగే మహిళా రక్షణ కోసం 112కు ఫోన్ చేయాలని కలెక్టరు తెలిపారని సూచించారు. 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు 21 సంవత్సరంలోపు ఉన్న బాలురకు వివాహాలు చేస్తే చట్టరిత్య నేరమన్నారు. ఈ విషయాలపై పూర్తిగా గ్రామ మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని వీడియో కాన్ఫరెన్స్, కలెక్టర్ దొరికినట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఎంపీడీవో రమణారెడ్డి, తహసీల్దార్ ఉదయ్‌శంకర్‌రాజు,ఎంఈవో చక్రేనాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్ష

పులివెందుల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సస్టైనబుల్‌డెవలప్‌మెంట్‌లో భాగంగా మున్సిపల్ కమీషనరు వి.నరసింహారెడ్డి, డాక్టర్ ఫర్హానా ఆధ్వర్యంలో శనివారం పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు హిమోగ్లోబిన్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు. శరీరంలో రక్తశాతం పెరుగుదలకు తినాల్సిన ఆహార పదార్థాల గుఇరంచి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బాలనారాయణ, సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వేంపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :



గర్భిణులు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా పౌష్టికాహారం తింటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగరత్న అన్నారు. వేంపల్లె మండలంలోని అయ్యవారిపల్లె అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం పోషణ మాసంబరాలు కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని ప్రతిఒక్కరు తినాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శైలజ, సుభద్ర, ఏఎన్ఎం యశోద, పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టేందుకు నడుం బిగించాలి

పులివెందుల రూరల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :



బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్ అన్నారు. శనివారం పులివెందులలో మెప్మా సంఘ సభ్యులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ బాలికలకు వివాహం చేయాలంటే 18ఏళ్ల పూర్తవ్వాలని తెలిపారు. అంతకుముందే ఎవరైనా వివాహం చేస్తే పోలీసులకు లేదా ఛైల్డ్‌లైన్ సెంట్లకు సమాచారం ఇవ్వాలని, అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతారన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలత, సిబ్బంది, కమిషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రామసముద్రం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :



రామసముద్రం మండల ఆర్‌నడింపల్లె పంచాయితీ కమతంపల్లె, కమ్మవారిపల్లె గ్రామ పంచాయితీ సచివాలయాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష అనేకార్యక్రమంపై సమావేశం ఎంపిడిఓ నారాయణ స్వామి, ఈఓఆర్‌డి సుధాకర్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఉద్దేశించి, ఎంపిడిఓ నారాయణ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంగాధర్‌నాయులు, సర్పంచ్ వెంకటరమణ, విజయ, సిహెచ్, ఏఎన్ఎంలు, ఎల్‌హెచ్ఓలు, గోవర్ధన్‌రాజు, పంచాయితీ కార్యదర్శులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కుందూలో పెరుగుతున్న వర్షపు నీరు

దువ్వూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

దువ్వూరులోని కుందూ నదిలో ఉదయం నుంచి వర్షపు నీరు పెరుగుతోంది. శుక్రవారం సాయంత్రం వరకు కొద్ది మేర ఉన్న నీటి ప్రవాహం శనివారం ఉదయానికి 2500 క్యూసెక్కులకు చేరింది. సాయంత్రానికి 8071 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని కేసీ కాలువ అధికారి జమాల్‌వలీ తెలిపారు. కుందూ నదిలో రాజోలి వద్ద ఎప్పటికప్పుడు నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్నామన్నారు. కుందూ నది పై భాగాన కోయిలకుంట్ల, సంజామల, నంద్యాల తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో కుందూలో నీటి ప్రవాహం పెరిగిందన్నారు. కుందూ లో చేరిన సోమశిల ప్రాజెక్టులోకి చేరుతోందన్నారు.

# విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

పీలేరు, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః



పీలేరు పట్టణంలో ఎల్‌బీయస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేస్తున్నట్లు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు. శనివారం పట్టణంలోని నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను పరిష్కారం కోసం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో పట్టణంలో ఇనుప స్తంభాలు, మరియు తుప్పు పట్టిన 15 విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు, విద్యుత్‌కు ఎలాంటి అంతరాయం కలుగకుండా పనులు చేపట్టారు. దీంతో ప్రజలను నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ట్రాన్సుకో ఏడీఈ సుదాకర్, ఏఈ పురుషోత్తం, ఈఓ ప్రసాద్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు

గోపవరం,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి భా ద్రపద రెండవ శనివారం తెల్లవారు జాము నుంచి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు.నరసింహ స్వామి అమ్మ వార ్లకు పలు రకాలైన పత్రాలతో చేసిన అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు. ఈ ఆలయంలో వెలసిన శ్రీ నరసింహ స్వామిని దరి ్శంచు కొంటున్న వారి సమస్యలు వెంటనే పరిస్కారం అవుతున్నాయి.ఆలయ పూజారి పెం చలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసారు.తెలంగాణా కు చెందిన వ్యాపార వేత్త గుడ్ల మల్లికార్జునరెడ్డి,ధర్మపత్ని సుమ పావని వారి కుటుంబ సభ్యల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుదా పాల్గొన్నారు. ప్రతివారం నరసింహస్వామికి నిర్వహించే ఈ ప్రత్యేక పూజల వల్ల ఎంతో మంది భక్తులు పీడ పీడలనుంచి విముక్త పొందుతున్నారు.

## డివిజనల్ ఇంజనీరును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజా సంఘాల నాయకులు



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

బద్వేలు విద్యుత్తు డీఈని శనివారం ప్రజా సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పూల బొకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్డు ఎరుకల కాలనీ నుంచి 4 రోడ్ల కూడలి వరకు విద్యుత్తు స్తంభాలు, ఇళ్ల నుంచి 20 అడుగుల దూరం రోడ్డుపైన ఉన్న వ్యాపారులు స్తంభాల వరకు ముందుకు రావడం వలన రోడ్డు వెడల్పు తక్కువై బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనాలు, పాదాచారులు అనేక ఇబ్బందులకు గురవుతు ప్రమాదాల బారిన పడుతున్నారు. కావునా విద్యుత్తు స్తంభాలను తొలగించి రోడ్డు భవనాల స్థలం వరకు సర్దుబాటు చేసి ప్రజల ఇబ్బందులు, ప్రమాదాల బారిన పడకుండా తగు చర్యలు తీసు కోవాలని వినతిపత్రాన్ని డీఈకి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి, ఆవాజ్ కమిటీ అధ్యక్షు కార్యదర్శులు ఎస్.ఎ.సత్తార్, షేక్ అన్వర్ బాషా, బీసీ సంఘం నాయకులు శివరామయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎం.సుబ్బారావు, ముస్లిం మైనార్టీ నాయకులు కేబీ రసూల్, పూలే ఆశయ సాధన సమితి నాయకులు కంభగిరి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:

ర్యాగింగ్ వల్ల చెడు ప్రభావాలు, విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధించడంతో పాటు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే శిక్షాస్పద నిబంధనలు తదితర అంశాలపై శనివారం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ ఎం.ప్రదీప్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కడప నగరం రిమ్స్ మెడికల్ కళాశాలలో చెడు వ్యసనాలపై శిక్షార్హులవుతారని పలు చట్టాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సహాయం గురించి ఆయన వివరించారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో టీం సభ్యులు సైక్రియాట్రిస్ట్ డా.వెంకట రాముడు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖ, వైస్ ప్రిన్సిపల్ డా.శ్రీనివాస్ నాయక్, డా.రాజు, ప్రొఫెసర్లు మరియు మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆకు కూరలతోనే ఆరోగ్యం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



ఆకు కూరలు తింటే ఆరోగ్యంగా ఉంటారని లక్కిరెడ్డిపల్లె సీడీపీవో పద్మావతి తెలిపారు. పోషణ మహోత్సవాలలో భాగంగా శనివారం లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ గ్రామ క్లస్టర్ మండల స్థాయిలో పోషక మహోత్సవాలు విజయవంతం చేయాలని ఆమె తెలిపారు. ప్రతి ఇంటి ప్రాంగణంలో మునగ చెట్టు నాటుకోవాలన్నారు. మునగాకు పరిసర ప్రాంతాల్లో దొరకుతుందని ఈ ఆకును ప్రతి ఒక్కరూ ఉపయోగించాలన్నారు. అలాగే ప్రతికూలతలోనూ కరివేపాకు ఆకులతోనే కూర చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, చిక్కిలి, గుడ్లు, పాలు, బాలింతలు, గర్భవతులకు అందించాలన్నారు. పిల్లలకు ఆకు కూరలు అన్నం పెట్టాలన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణ, హైమావతి, లత, లక్ష్మీ, జీఎంఎస్ ప్రశాంతి, ఆయేషా, రత్న, మల్లికా, లత, వర్కర్లు పాల్గొన్నారు.

## సేవాభావంతోనే సమాజం మెరుగుపడుతుంది

వేంపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :



ప్రతిఒక్కరు సేవాభావం కలిగి ఉంటేనే సమాజం మెరుగు పడుతుందని ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి పేర్కొన్నారు. శనివారం ఆర్.కె.వ్యాలీ క్యాంపస్‌లోని కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా సమితిలో కోఆర్డినేటరుగా ఉన్న కోటేశ్వరి కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఆమె స్థానంలో డాక్టర్ మధుసూధన్‌ను నియమించారు. ఈ సందర ్భంగా డైరెక్టరుతో పాటు ఓఎస్డీ గంగిరెడ్డి, పరిపాలనాధికారి రామభూపాల్‌రెడ్డి, అకడమిక్ డీన్ రత్నకుమారి, తదితరులు కోటేశ్వరిని ఘనంగా సత్కరించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగాలని తెలిపారు.

## రూ.80 వేలు పలికిని వినాయకుడి లడ్డు ధర

గాలివీడు, సెప్టెంబర్ 23(ప్రభాతవార్త):



వినాయకుడి లడ్డు ప్రసాదం వేలంపాటలో రూ.80 వేలకు తుర్ల వెంకటరమణ దక్కించుకున్నారు. మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామం గొల్లపల్లెలో వినాయకుడి విగ్రహం వద్ద నిర్వహించిన లడ్డు వేలంపాటలో అదే గ్రామానికి చెందిన తుర్లు వెంకటరమణ గత ఏడాది కన్నా అత్యధిక ధరకు దక్కించుకున్నారు. మండల పరిధిలోని పక్కీరారెడ్డిగారిపల్లెలో నెలకొల్పిన విగ్రహాలు అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడూ అధినాయకుడు వినాయకుని ప్రతిమను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజిస్తే సర్వ శుభములు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో నెలకొల్పిన విగ్రహాలు దగ్గర ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పులివెందులకు దేశస్థాయిలో బహుమతి వచ్చేలా సహకరించాలి

పులివెందుల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :




పులివెందుల మున్సిపాలిటీకి దేశస్థాయిలో బహుమతి వచ్చేలా ప్రజలందరు సహకరించాలని మున్సిపల్ అధ్యక్షుడు డాక్టర్ వి.వరప్రసాద్, ఉపాధ్యక్షుడు హఫీజ్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్‌లు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛసర్వేక్షణ్ 2023, ఇండియన్ స్వచ్ఛత లీగ్2.0 కార్యక్రమంలో భాగంగా పులివెందులలోని వెంకటప్ప మెమోరియల్ ఇంగ్లీష్ మీడియా స్కూల్ పిల్లలతో శనివారం స్వచ్ఛసర్వేక్షణ్ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ విశిష్టత గురించి వారు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు పార్నపల్లె కిషోర్, సచివాలయ సిబ్బంది, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీటి రంగంపై వైకాపా నిర్లక్ష్యం చారిత్రక తప్పిదం

వేంపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :



వైకాపా ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ఒక చారిత్రక తప్పిదమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏపీ వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం అని, వ్యవసాయానికి, సాగునీటి రంగం గుండెకాయ లాంటిదన్నారు. భారత తొలిప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించారన్నారు. 2004 నుండి 2014 మధ్య కాలంలో జలయజ్ఞం కింద తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా, వెలుగొండ, పులిచింతల ప్రాజెక్టుల్లో సింహభాగం పూర్తి చేశామన్నారు. రాష్ట్ర విభజన తరువాత టీడీపీ ప్రభుత్వం 9శాతం, వైకాపా ప్రభుత్వం తగ్గించి ప్రాజెక్టుల పురోగతి మరిచిందన్నారు. అలాగే వైకాపా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిన మొత్తంలో 31శాతం మాత్రమే ఖర్చు చేసి పూర్తి నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, రాష్ట్రం సస్యశ్యామలం కావాలంటే కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని తులసిరెడ్డి అన్నారు.

## పోసాని నోరు అదుపులో పెట్టుకో

### అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త



రాష్ట్రంలో మద్యం అవినీతిపై సిబిఐ విచారణ కోరతామన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరిపై పోసాని మురళీ విమర్శించడంపై ఆ పార్టీ రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు విరుచుకుపడ్డారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నోరు అదుపులో పెట్టుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. పురంధరేశ్వరిని విమర్శించే స్థాయి మీకు లేదని గుర్తు పెట్టుకోవాలన్నారు. రాజకీయ వ్యభిచారివి అంటూ ధ్వజమెత్తారు. మద్యం స్కాంపై విచారణ కోరితే మీలాంటివారిని ఉసిగొలుపుతున్నారని జగన్‌పై విరుచుకుపడ్డారు. ప్రభుత్వానికి దమ్ము ఉంటే పురంధరేశ్వరి విచారణను స్వీకరించి వాస్తవాలు బయట పెట్టాలని సవాల్ విసిరారు. సమావేశంలో బిజెపి ఒబిసి మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టుపోగుల ఆదినారాయణ, మండల కమిటి అధ్యక్షురాలు డి.ప్రభావతి, పట్టణ ప్రధాన కార్యదర్శి జికె నాగరాజు, ప్రధాన కార్యదర్శి పి.సూర్యచంద్ర, పట్టణ ఉపాధ్యక్షుడు తోట నగేష్, పి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారం అందించడం అభినందనీయం

పులివెందుల రూరల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా డాక్టర్ ఏడుకొండలుకు పురస్కారం అందించడం అభినందనీయమని ఆహార విజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ అన్నారు. కళాశాలకు చెందిన డాక్టర్ ఏడుకొండలు వ్యవసాయ విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అధ్యాపకులు అరుణ, జయమ్మ, రాజేష్, నజ్మా, నివేదిత, సాయి శ్రీనివాస్, పావనదీప్తి, ప్రవీణ్, రాజశేఖర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో వేల కోట్ల దోపిడీ కనిపించడం లేదా?

### – మాజీ ఎంపీ ఉండవల్లిని ప్రశ్నించిన తెదేపా నాయకులు



వేంపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసును సమగ్ర దర్యాప్తు చేయాలంటూ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుపై వేంపల్లె టీడీపీ నేతలు మండిపడ్డారు. వైకాపా ప్రభుత్వ పాలనలో వేల కోట్లు ప్రజాధనం దోపిడీకి గురవుతోందన్నారు. ఇది కనపడడం లేదా అంటూ ఆ పార్టీ నేతలు ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం స్థానిక టీడీపీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ కార్యాలయంలో ఆయనతో పాటు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, పలువురు నాయకులు కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగేళ్ల వైకాపా పాలనలో మద్యం, ఇసుకకు సంబంధించి గనుల శాఖకు రాయల్టీ కింద బిల్లులు ఏ మాత్రం చెల్లిస్తున్నారో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్‌కు తెలియదా అని ఎద్దేవా చేశారు. జేపీ సంస్థకు ఇసుక లీజు లేనప్పటికీ సంస్థ ముసుగులో అక్రమంగా లక్షల టన్నుల ఇసుకను ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్నారని, వీటికి సంబంధించి జీఎస్టీ ఎక్కడుందని వారు ప్రశ్నించారు. ఎన్నికల ముందు వైకాపా మద్య నిషేదం అమలు చేస్తామని చెప్పి అధికారం చేపట్టిందన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో దోపిడీ, వివిధ కార్పొరేషన్లకు సంబంధించిన నిధులు మింగేసిన వైకాపా ప్రభుత్వంపై సీబీఐ విచారణ చేయాలంటూ న్యాయస్థానాల్లో ఎందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయలేదంటూ వారు ఉండవల్లిని ఘాటుగా విమర్శించారు. తమ నాయకుడు చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టినప్పటికీ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎద్దుల శేషారెడ్డి, క్రిష్ణారెడ్డి, పి.వి.రమణ, నాగభూషణం, డి.వి.సుబ్బారెడ్డి, అల్లాబకాష్, మహబూబ్‌షరీఫ్, నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షల ఫీజు చెల్లింపు

పీలేరు, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత విద్యాసంవత్సరంలో చదివిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తెలియజేయడం ఏమనగా 2023 మార్చిలో జరిగిన పబ్లిక్ పరీక్షలలో మరియు అంతకు మునుపు విద్యాసంవత్సరాలలో ఫెయిల్ అయిన విద్యార్థులు 2024 మార్చిలో జరగబోవు పబ్లిక్ పరీక్ష లకు అక్టోబరు 3వ తేదీలోగా ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి తెలియజేశారు. వివరాలకు కళాశాలకు వచ్చి సిబ్బందిని సంప్రదించవలసిందిగా కోరుచున్నారు.

## ప్రజలందరూ చల్లగా ఉండేలా కాపాడయ్యా...

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



ప్రజలందరూ చల్లగా ఉండేలా కరుణించి కాపాడయ్య వినాయక అంటూ లక్కిరెడ్డిపల్లె కాకులవరంలో వెలసిన గణపయ్యలకు స్థానిక ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీపీ కుటుంబ సభ్యులకు స్వాగతం పలికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు. తీర్థ ప్రసాదాలు అందజేసి సుదర్శన్‌రెడ్డిని సత్కరించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డల కల్యాణి, ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు శివశంకర్‌రెడ్డి, వీరయ్యయ, ఎంపీటీసీ శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ దేవేంద్రరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు గంగిరెడ్డి, సాంబశివయ్య, లక్కిరెడ్డిపల్లె నాగేంద్రబాబు, బడేమల నరసింహులు, అంజి, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన రోడ్డు ప్రమాదం

రామాపురం,సప్టంబర్23,ప్రభాత వార్త:



చిత్తూరు కర్నూలు జాతీయ రహదారిలో మండలంలోని చిట్లూర గ్రామ సమీపంలో ఇంటి సామాన్లతో వెళుతున్న మినీ లారీ ఏపీ04టిడబ్ల్యూ 2665 వాహనం అదుపుతప్పి బోల్తా పడినట్లు రామాపురం పోలీసుల తెలిపారు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు రాయచోటి నుండి ఇంటి సామానులతో వెళుతున్న మినీ లారీ డ్రైవరు నిద్రామత్తులో ఉండడం వల్ల అదుపుతప్పి రోడ్డు వార పడిపోయినట్లు తెలిపారు. అయితే ఈ వాహనంలో వెళుతున్న ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## బాబుకు మేము సైతం

### ఉరితాళ్ళతో రిలే నిరాహార దీక్షలో రైతులు

రాయచోటి,సప్టంబర్23,ప్రభాత వార్త:

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మేము సైతం అంటూ తెలుగుదేశం పార్టీ రైతులు, నాయకులు కార్యకర్తలు రాయచోటి పట్టణం బోస్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో శనివారం ఉరితాళ్ళతో అర్ధనగ్నంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అనంతనం రాష్ట్ర ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంమలో గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ రాబోప ఎన్నికల్లో టిడిపిని ఎదుర్కొనలేక నారా చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమమంలో అన్ని మండలాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చవితి వేడుకల్లో అన్నదాన కార్యక్రమం

### జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు

నందలూరు, సెప్టెంబరు 23 ప్రభాతవార్త



ప్రజలందరూ భక్తిభావంతో వినాయకచవితి వేడుకలు జరుపుకోవాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు డిఆర్‌డిఎ రాష్ట్ర మాజీ అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. శనివారం పాటూరు పంచాయతి ఎగువ కుమ్మరపల్లె సొంత గ్రామంలో అన్నదాన కార ్యక్రమంతో పాటు వివిధ దేవుని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు సానుకూలంగా మారి జనసేన అధికారంలోకి వచ్చి పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అయి జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన ఈ సందర్భంగా హితవు తెలిపారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంపాటలో యల్లటూరు కుటుంబ సభ్యులు 36900 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, స్థానిక జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చెయ్యేరులో మహిళా మృతదేహం

నందలూరు, సెప్టెంబరు 23 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని లేబాక పంచాయతి పరిధిలో ఉన్న నడిగడ్డ ప్రాంతంలో మహిళా మృతదేహం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. అక్కడికి చేరుకున్న నందలూరు ఎస్ఐ అబ్దుల్‌జహీర్, సిబ్బంది మృతదేహాన్ని పరిశీలించి సమీపంలో ఉన్న బ్యాగును చూడగా ఆమె జయమ్మ(57) పెనగలూరు ముండలానికి చెందిన మహిళగా గుర్తించడం జరిగింది. ఈమె భర్త ఇరిగేషన్‌శాఖలో పని చేస్తున్నారని, ఆదివారం రాజంపేట రూరల్ పోలీసుస్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు విచారణలో ఉందని తెలిపారు. ఆదివారం కడపకు వెళ్లాలని రాజంపేట నుండి బస్సులో ఎక్కి నందలూరు బస్టాండులో దిగి లేబాక మార్గంలో వెళ్లినట్లు సిసి కెమెరాల్లో ఆనవాళ్లు రావడం జరిగింది అన్నారు. ఆమె మధుమేహం వ్యాధితో బాధపడుతున్న రికార్డు ఉందని దారిలో కళ్లు తిరిగి అక్కడే పడిపోయినట్లు ఉందని ఆ ప్రాంతంలో జనసంచారం లేకపోవడం వల్ల మరణించినట్లు పరిగణలోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శోభాయమానంగా ఆజాదీకా కలశయాత్ర



వాల్మీకిపురం, సెప్టెంబరు 23 ప్రభాతవార్తః

ఆజాదీక అమత మ హోత్సవ్ ముగింపు కార్యక్ర మం సందర్భంగా కలశ యాత్ర కార్యక్రమాన్ని వాల్మీకిపురం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం శోభాయమానంగా నిర్వహించారు. కలికిరి ఐటీబీపీఎఫ్ 53వ బెటాలిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల నుంచి సేకరించిన మట్టి ధాన్యాలను కలశంలో కలిపి పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించా రు. వాల్మీకిపురంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల కళాశాల జీఎంసీ బాలయోగి గురుకుల పాఠశాల జడ్పీ బాలికోన్నత పీవీసీ హైస్కూల్, జూనియర్ కళాశాల,ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈసందర్భంగా ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు, ఆలపించిన దేశ భక్తి గేయాలు, నృత్యాలు అబ్బుర పరిచాయి. ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ ఆజాదీకా అమత మహోత్సవ్ ప్రతిజ్ఞ చేయించారు. గురుకుల పాఠశాల విద్యార్థులు డ్రమ్స్‌తో నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు, కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు జెండాలు పట్టు కుని దేశభక్తిని చాటుతూ చేసిన నినాదాలు హోరెత్తించాయి. ఈ కార్యక్రమంలో ఐటీబీపీఎఫ్ కమాండెంట్ అమిత్‌బాటీ , ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కష్ణమూర్తి, ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్, వైస్ ఎంపీపీ డాక్టర్ వెంకటరమణ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, ఐటీబీపీఎఫ్ ఇన్స్‌పెక్టర్ వైవి.రెడ్డి, కష్ణారెడ్డి, ధర్మారావు, వెంకటేష్, బాబూలాల్, సతీష్, మాజీ సైనికోద్యోగులు మదనమోహన్‌రెడ్డి, రవిచంద్ర, ప్రిన్సిపాల్‌లు ,హెచ్‌ఎంలు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## సాయి ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ గైడెన్సుపై అవగాహన



రాయచోటి,సప్టంబర్23,ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని రాయచోటి పట్టణంలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్యర్థుల కోసం కెరియర్ గైడెన్సు, కమ్యూనికేషన్, మరియు ప్రజెంటేషన్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత పై శనివారం అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ముఖ్య రీసోర్స్ పర్సన్‌గా ప్రఫెసర్ డాక్టర్ టి. రమణా రెడ్డి,జెయన్‌టియు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పులివెందుల హజరయ్యారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్థేశించుకోవాలని అన్నారు. మెదటి సంవత్సరం నుండి ప్రణాళిక ను సిద్దం చేసుకొని అన్‌లైన్ కోర్సు లు వంటి వాటికి అదనపు అర్హత సాదించాలన్నారు. అనంతరం ఐఐటి సంస్థల యందు విద్యనభ్యశించే విద్యార్థులతో పోటీపడి ఉన్నత సంస్థల యందు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని తెలిపారు. అలాగే ఇంటర్వ్యూ స్కిల్స్ కూడా అలవరచుకోవాలన్నారు. అనంతరం యం సుధాకర్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్ మరియు రీజనింగ్ మెరుగు పరచుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు.

## మదనపల్లె పాత్రికేయులకు ఇంటిపట్టాలు అందజేస్తాం

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :

మదనపల్లె పాత్రికేయులకు ఇంటిస్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే నవాజ్ బాషా హామీ ఇచ్చారు. మదనపల్లె ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నవాజ్ బాషా కార్యాలయానికి వెళ్ళి ఎమ్మెల్యేను కలసి ప్రెస్‌క్లబ్ తరపున పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మదనపల్లెలో దశాబ్దాలుగా పాత్రికేయులు పనిచేస్తున్నారని ఇప్పటికి వారికి ఇంటి పట్టాలు, పక్కాగృహాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తూ పాత్రికేయుల సంక్షేమానికి,సమస్యల పరిష్కరించేందుకు ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డితోపాటు తాను సిద్దంగా ఉన్నానని తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ఇంటిస్థలాలు కేటాయిస్తూ, పట్టాలు త్వరలోనే పంపిణీ చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఇదివరలోనే ఎంపి మిథున్‌రెడ్డి పాత్రికేయులకు ఇంటిపట్టాలు పంపిణీ చేయాలని చెప్పడం కూడా జరిగిందన్నారు. దీంతో పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు పాత్రికేయులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం ఇవ్వండి

పులివెందుల, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :



అసాంఘిక కార్యక్రమాలపై ముందస్తు సమాచారం ఇవ్వాలని అర్బన్ సీఐ రాజు సూచించారు. పులివెందులలోని అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలో శనివారం ఆయన ఎస్సైలు సత్యనారాయణ, హుసేన్‌తో కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళా సంరక్షణ కార్యదర్శులు వారి పరిధిలోని ప్రజలతో సత్సంబంధాలు కలిగి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం సేకరించాలని తెలిపారు. బాల్య వివాహాలు, ఘర్షణలు, భూ వివాదాలు, నీటి వివాదాలు, మొదలగు ఇతర సమస్యలను ముందుగానే గుర్తించి, అలా గుర్తించాలని, దీంతో నేరాలు నివారించడంలో ప్రధాన భూమిక పోషించాలని మహిళా సిబ్బందిని ఆదేశించారు.

## కోదండరామాలయంలో రామచంద్ర శతకముపుస్తక ఆవిష్కరణ

ఒంటిమిట్ట సెప్టెంబర్ 23 ప్రబాతవార్త:



స్థానిక కోదండరామాలయంలో శనివారం సాయంత్రం మామిళ్ళ లోకనాథం రచించిన రామచంద్ర శతకం పుస్తకంను ప్రముఖులు ఆవిష్కరించారు.పోతన సాహిత్య పీఠం ఆద్యక్షుడు పసుపులేటి శంకర్, కార్యదర్శి నారాయణ రెడ్డి, మొల్ల పీఠం ఆద్యక్షుడు గానుగపెంట హనుమంతురావు,,పద్యకవి మెహన్ రెడ్డి,ఆలయ ప్రదానర్చాకులు వీణరాఘవాచార్యుల సమక్షంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పుస్తర రచయిత లోకానాథం మాట్లాడుతూరామునిస్తుతిస్తూ వ్రాసిన పద్యములు భక్తి పూర్వకంగా ఉన్నయని పలువురు కోనియాడారని తెలిపారు. ఆందరికి శతకములనూ ఆందజేశారు. ఆందరూ రామక్షేత్రము గూర్చి శతకమును గూర్తి ప్రశంసించారని తెలిపారు, మా మిళ్ళ కుటుంబంవారు మొదటగా కోదండరామ చరిత్ర పుస్తకంను రచించార ని,రెండవదిగా ధరణిఒంటిమిట్ట పురకోదండరామ మకుటము,ఇప్పుడు మూడవది గా రామచంద్ర శతమును రచించారని దీనిని కోదండరామునికి ఆంకితం ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో భక్తులు, ఆలయ ఆదికారులు పాల్గోన్నారు.

## నెలాఖరులోగా పంట నమోదు చేయాలి

దువ్వూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:



ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వివిధ రకాల పంటలను ఈనెల ఆఖరులోగా ఈ క్రాప్ నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం దువ్వూరులోని రైతు భరోసా కేంద్రంలో మండలంలో 15 గ్రామ రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న సహాయ వ్యవసాయ సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు చేయాలని వాటి ద్వారా పంట నష్టం జరిగితే రైతులకు మేలు జరుగుతుందన్నారు. వరి, మినుము, జొన్న, మొక్కజొన్న పంట కోత ప్రయోగాలు చేయాల్సి ఉందని అందుకు గాను సర్వే నంబర్ల వారీగా రైతుల పేర్లు గుర్తించాలన్నారు. వీటి ద్వారా పంట దిగుబడి ఎంత వచ్చిందనే విషయాన్ని తెలుసుకోవచ్చన్నారు. రబీ సీజన్‌కు గాను ప్రణాళిక సిద్ధం చేయాలని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తదితర వాటిపై ప్రాణాళిక సిద్ధం చేయాలన్నారు. రబీ సీజన్‌కు శనగలు పంపిణీకి ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేసీ కింద నీరు రాకపోవడంతో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు రైతులను సిద్ధం చేస్తున్నామని అందుకు అవసరమైన మినుము, జొన్న, మొక్క జొన్న తదితర వాటిని 80% సబ్సిడీతో అందజేస్తామన్నారు. రైతులు వినియోగించుకోవాలన్నారు.